# అదృష్టహీనుడు

## 1

స్పెయిన్ దేశములో గ్రానాడ్ అనే ప్రసిద్ధమైన పట్నముండేది. ఆ పట్నంలో జేమ్సు అనే పేద తాపీవాడొకడు నివసిస్తూ ఉండేవాడు. తన కుటుంబ పోషణార్థము ధనము కూడ సంపాదింపలేక పోయేవాడా పేద తాపీవాడు. బీదవాళ్లకే సంతానమన్నట్లు అతనిది కుచేల సంతానం.

ఒకనాటిరాత్రి ఎవరో తలుపు తట్టుట వలన జేమ్సు నిద్ర నుండి మేల్కొన్నాడు. అతడు తలుపు తీయగానే పొడవుగా ఉన్న ఆచార్యుని చూచాడు.

"నీవు ఉత్తముడవనీ, నమ్మదగినవాడవని వింటిని. ఈరాత్రి నీవు నాకొక పనిని చేసిపెట్టగలవా?" అని ప్రశ్నించాడు ఆచార్యుడు జేమ్సును.

"హృదయపూర్వకముగా చెబుతున్నాను. తప్పక చేస్తాను. కాని తగిన ధనము మాత్రమియ్యాలి."

"కాని కళ్లకు గంతలుండాలి. ఇష్టమేనా?"

జేమ్సు కళ్ళకు గంతలు కట్టుకొనుటకు ఇష్టపడ్డాడు. అంచేత ఆచార్యుడు జేమ్సు కళ్లకు గంతలు కట్టి, అతనిని చాల సందుగొందుల గుండా తిసుకుపోయాడు. ఆఖరికి వాళ్లిద్దరూ ఒక యింటి ముందు ఆగారు. ఆచార్యుడు ఇంటి తలుపు తెరచి తాపీజేమ్సును లోనికి తీసుకుపోయాడు. అక్కడ ఆచార్యుడు గంతలు విప్పాడు. అది ఒక ఇల్లు చివరి భాగమని జేమ్సు తెలుసుకున్నాడు.

అక్కడ నీటితో నిండిన కొలను ఒకటి కనబడింది జేమ్సుకు. ఆచార్యుడు కొలను అడుగున గది నొకదానిని నిర్మించమని జేమ్సుతో చెప్పాడు. సామగ్రి అంతా సిద్ధం చేయబడింది. జేమ్సు రాత్రల్లా కష్టపడి పని చేశాడు. కాని పని పూర్తి కాలేదు. తెల్లవారగానే ఆచార్యుడు ఒక బంగారు నాణాన్ని జేమ్సుకిచ్చాడు. మళ్లా అతని కళ్లకు గంతలు కట్టి, యింటికి చేర్చాడు ఆచార్యుడు.

"నీ కిష్టమేనా మరల వచ్చి పని పూర్తిచెయ్యడానికి" అని అడిగాడు ఆచార్యుడు.

'తగినంత డబ్బు యిస్తే తప్పక చేస్తాను"

"మంచిది. రేపు రాత్రి మళ్లా పిలుస్తాను."

మరునాడు రాత్రి తాపీవాడు గది నిర్మించడం పూర్తి చేశాడు. "ఇప్పుడు ఇక్కడ ఉన్న కొంత సామగ్రిని తీసుకొని రావడములో సహాయపడు" అని పలికాడు ఆచార్యుడు.

ఈ మాట విన్న వెంటనే జేమ్సు భయపడ్డాడు. కాని వెంటనే ఆచార్యునితో కలసి ఒక గదిలో వెళ్లాడు. అక్కడ శవాన్ని చూస్తానేమో అనుకున్నాడు జేమ్సు. కాని అక్కడ మూడు బరువైన కుండల్ని చూచాడు. అతి కష్టంమీద ఆచార్యుడు, జేమ్సు కలసి మూడు కుండల్ని కొలను క్రింద కొత్తగ కట్టబడిన గదిలో అమర్చారు. తరవాత గది మరల మూయబడింది. మళ్లా జేమ్సు కళ్లకు గంతలు కట్టి వేరుదారిని నగరమధ్య భాగాని తీసుకుపోయాడు ఆచార్యుడు.

అతని చేతిలో రెండు బంగా నాణాలు ఉంచి "చర్చిగంట వి బడేవరకు ఇక్కడ ఉండు. అం లోగా కళ్లగంతలు విప్పావంటే నీ ముప్పు రాగలదు" అని జేమ్సుతో పలికి తనదారిని తానుపోయా ఆచార్యుడు.

చర్చిగంట వినబడేవరకు జేమ అక్కడే ఉండిపోయాడు. గంట బడగానే కళ్లగంతలు విప్పుకొ తనయింటికి చేరుకున్నాడు జేమ్సు రెండు వారాలపాటు అతనికి బా గడిచింది. ఆచార్యుడు యిచ్చి బంగారునాణాలు అయిపోగా మళ్ళా మొదటిలాగే బీదరి ప్రారంభమైంది.

[illegible]

## 2

కొన్ని రోజులు గడిచాయి.

దొరగారు మీసాలు పెట్టుకుని తుపాకి పట్టుకుని వేట కెళ్ళారు. ఓగంట తరవాత, ఓనౌకరు పరుగెత్తుకొచ్చాడు.

"అయ్యా ఇక్కడికి ఉత్తరంగా ఓమైలు దూరాన పులి అడుగుజాడలు కనబడ్డాయండి" అని విన్నవించాడు.

తపీమని లేచి నిలబడ్డారు దొరగారు. "రైతో, దక్షిణ దిక్కు ఎటోయ్?" అన్నారు గంభీరంగా.

## ★ అదృష్ట జాతకుడు ★

రోజు సాయంకాలము జేమ్సు తన యింటిముంగిట కూర్చుని ఉన్నాడు. అప్పుడు చాల యిండ్లకు అధికారి అయిన ధనికుడొకడు అచ్చటికి వచ్చి యిలా అన్నాడు. "నీవు చాల బీదవాడివని విన్నాను"

"అవునండీ" అన్నాడు జేమ్సు.

"అలాగైతే నాకు పాత ఇల్లు ఒకటి ఉంది. దానిలో నివసించడానికి ఎవరూ యిష్టపడరు. అది చాల పాత యిల్లు. పడిపోడానికి సిద్ధంగా ఉంది. దానిని బాగు చేయించాలంటే చాల డబ్బు ఖర్చవుతుంది."

జేమ్సు ఆ యింటికి వెళ్ళి చూచాడు. అందులో ఎవరూ లేనట్టుఉంది. చాల వసారాలు గడచిన తరవాత అతడు యింటి చివరి భాగానికి వచ్చాడు. అక్కడ అతని కొక కొలను కనబడింది. వెంటనే అతనికి పూర్వపు సంగతి జ్ఞాపకానికి వచ్చింది. ఆచార్యుడు తనను తీసుకొనివచ్చి ఈ యింటిలోనే రెండు రాత్రులు పని చేయించాడని తెలుసుకున్నాడు.

ధనికునివైపు తిరిగి "అయ్యా! ఈ యింటిలో ఇంతకు పూర్వ మెవరుండేవారో చెప్పగలరా?" అని ప్రశ్నించాడు జేమ్సు.

ధనికుడీవిధంగా అన్నాడు. "ముసలివాడైన ఆచార్యుడొకాయన ఉండేవాడు. అతడు ధనవంతుడని అందరూ అనేవారు. బంధువులెవరూ లేకపోవడంచేత, తన ఆస్తి నంతటినీ చర్చికి వ్రాసేశాడని అంటూ ఉంటారు. అతడు అకస్మాత్తుగా చనిపోయాడు. క్రిష్టియను మతగురువులు కొందరు అతని ఆస్తిని లోబరచుకోవాలని చూచారు. ఇంటి నంతటినీ గాలించగా, వారికి కొన్ని వెండినాణాలు తప్ప మరేమీ దొరకలేదు. ఆముసలి ఆచార్యుడు అద్దెలేకుండా, ఉచితంగా ఈ యింట్లో ఉండేవాడు."

జేమ్సు ఇదంతా శ్రద్ధగా విన్నాడు. ధనికుడు కొంచెంసేపు ఆగి మళ్లా ఇలా ప్రారంభించాడు.

"రాత్రివేళ బంగారు నాణాల్ని లెక్కపెడుతున్నట్లుగా బాధతో మూలుగుతున్నట్లుగా, దయ్యాలు రకరకములైన ధ్వనులు చేస్తూ ఉంటాయని యిరుగుపొరుగులవాళ్లు అంటూ ఉంటారు. ఇది యదార్థమో, కల్పితమో తెలియదుగాని ఈ కథలవల్ల నా యింటికి చెడ్డపేరు వచ్చింది. దీనిలో ఎవరూ నివశించడానికి ఇష్టపడరు."

"ఎవరైనా అద్దెకు వచ్చేదాకానైనా నన్నీయింట్లో ఉచితంగా ఉండనివ్వండి. నేనీ ఇల్లు పునర్నిర్మిస్తాను. నాకీ దయ్యాలు భూతాలవల్ల భయంలేదు" అన్నాడు జేమ్సు.

ధనికుడందుకు ఇష్టపడ్డాడు. అందుచేత జేమ్సు మర్నాడే సకుటుంబముగా ఆ యింట్లో ప్రవేశించాడు. క్రమక్రమంగా అతడా యింటిని అందంగా చేశాడు. వింత ధ్వనులు మరి వినబడలేదు. జేమ్సు కొలనును త్రవ్వించి, గదిలో ఉన్న మూడు కుండల్ని బయటకుతీసి చూచాడు. ఆశ్చర్యము! మూడు కుండలూ వెండి బంగారునాణాలతో నిండిఉన్నాయి. తాపీ జేమ్సు గొప్ప ధనవంతుడుగా మారిపోయాడు. ఆఖరికి గ్రానాడ్‌లోగల పెద్ద ధనవంతులలో ఒకడయ్యాడు. అతడు చాల ధనము చర్చికీ, బీదలకు యిచ్చి, భార్యాబిడ్డలతో సుఖముగా జీవించాడు. పేద తాపీవాడైన జేమ్సు ధనవంతుడుగా మారిపోయినందుకు అందరూ ఆశ్చర్యపడ్డారుగాని ఎవ్వరికీ యీ విషయం యిప్పటికి కూడా తెలీదు.

★


కొత్త పుస్తకం వెలువడింది
మీ వూళ్లో న్యూస్ ఏజంటు వద్ద కొని చదవండి.
డిటెక్టివ్ యుగంధర్ పరిశోధన
"చావు కేక" .... వెల 0-8-0
రచన: కొమ్మూరి సాంబశివరావు.
ఏజంట్లు లేనివూళ్లలో ఏజంట్లు కావాలి
హోల్ ఏజన్సీలు యివ్వబడుతాయి
ఏజన్సీ షరతులకు వ్రాయండి.
డిటెక్టివ్ యుగంధర్ పరిశోధనలు
ఐదుగురుఅనుమానితులు 0-8-0
'లక్షాధికారి హత్య'...0-8-0
రచన: కొమ్మూరి సాంబశివరావు
కాపీలు స్టాకులో వున్నాయి.
మతిపోయిన మనిషి
'మోటారుకారులోశవం' 0-8-0
ద్వితీయ ముద్రణలో వున్నాయి.
ఒకకాపీకి 0-8-0. పంపితే చాలు.
వి. పి. పి.లు పంపబడవు.
ఆధునిక గ్రంధమాల,
82, హబిబుల్లా రోడ్, మద్రాసు-17.